# Visit of Foreign Minister of Eritrea to India (April 7-12, 2021)

April 08, 2021

## ఎరిట్రియా విదేశాంగ మంత్రి భారత్ పర్యటన (ఏప్రిల్ 7-12, 2021)

ఏప్రిల్ 08, 2021

1. విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ ఆహ్వానం మేరకు ఎరిట్రియా విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ ఉస్మాన్ సలేహ్ మహమ్మద్, అధ్యక్ష సలహాదారు గౌరవనీయ శ్రీ యెమనీ గెబ్రీబ్‌తో కలిసి 2021 ఏప్రిల్ 7-12 తేదీల్లో భారత్‌లో పర్యటిస్తున్నారు. గతంలోనూ ఇరువురు ప్రముఖులు భారత్‌ను పలుసార్లు సందర్శించారు, చివరిసారిగా 2015 అక్టోబర్‌లో 3వ భారత్-ఆఫ్రికా ఫోరమ్ సదస్సు సందర్భంగా వారు భారత్‌కు విచ్చేశారు.

2. ఈ రోజు ఉదయం ఇరువురు విదేశాంగ మంత్రుల మధ్య ఫలవంతమైన సమావేశం జరిగింది. భారత్ ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి ప్రాధాన్యతల విషయంలో విదేశీ వ్యవహారాల మంత్రిని ఎరిట్రియా విదేశాంగ మంత్రి కొనియాడారు అలాగే మరీ ముఖ్యంగా వ్యవసాయం, ఫిషరీస్, విద్య, ఆరోగ్య సంరక్షణ, మైనింగ్, తయారీ, పునరుత్పాదక ఇంధనం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భారత్ యొక్క చురుకైన భాగస్వామ్యాన్ని కోరారు. పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని విస్తృతం చేసుకోవడానికి చర్యల ఆధారిత అజెండా ద్వారా రంగాలవారీ చర్చలను బలోపేతం చేయాలని వారు అంగీకరించారు. ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై కూడా వారు అభిప్రాయాలను పంచుకున్నారు.

3. మధ్యాహ్నం, ప్రాంతీయ పరిణామాలు మరియు భద్రత సహకారంపై చర్చల కోసం ఎరిట్రియా విదేశాంగ మంత్రి జాతీయ భద్రతా సలహాదారు శ్రీ అజిత్ దోవల్‌ను కలుసుకున్నారు.

4. విదేశాంగ మంత్రి ఉస్మాన్ సలేహ్ ఆల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) మరియు ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐఏఆర్ఐ)ను కూడా సందర్శించనున్నారు అలాగే తన భారత పర్యటన సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ), ఫార్మాసూటికల్

ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (ఫార్మెక్సిల్) మరియు భారతీయ ఐసీటీ, టెలికమ్యూనికేషన్స్, మైనింగ్ ఇంకా ఇంధన కంపెనీల ప్రతినిధులతో కూడా చర్చలు జరపనున్నారు.

**న్యూఢిల్లీ**

**ఏప్రిల్ 08, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.